ట్విన్ సిటీస్ ఫిలిం సెంటర్
రాజధానినుండి సినీ పరిశ్రమ పురోగమించ సమకట్టిన కృషిలో ఆంధ్ర 15 ప్రత్యేక సంచికతో వెలువడుతున్న పై తెలుగు సినీ మాస పత్రికకు అన్ని పట్టణాలలో విజయోస్తు కావాలని.
మరిన్నికు: మేనేజర్,
ట్విన్ సిటీస్ ఫిలిం సెంటర్,
5—9—1101, గన్‌ఫౌండ్రీ,
హైదరాబాద్—500001.

304524 Date = 17-7-74
మద్రాసు
మంగళవారం
16—7—'74
THE ANDHRA PATRIKA
Regd. No. 1118
PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA
ఆంధ్రపత్రిక
FOUNDER: DESODHARAKA K.NAGESWARA RAO
సంపుటం : 61
సంచిక : 104
పుటలు : 4
వెల : 18 పైసలు
(విజయవాడద్వారా 25 పైసలు)

కృతజ్ఞత
దక్షిణ కర్నూలు పట్టభద్రుల నియోజక వర్గానికి, శ్రీ పి. వి. నరసింహారావు, శ్రీయుతులు ఎన్నికలలో వారు విజయము చేకూర్చిన వారందరికి వారి కృతజ్ఞతాభివందనములు
M. L. C.

నెల్లిమర్ల కాల్పులపై న్యాయ విచారణకు ముఖ్యమంత్రి నిరాకరణ: ప్రతిపక్షాల వాకౌట్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 15 : నెల్లిమర్ల జూట్ మిల్లు కార్మికులపై యీనెల 10వ తేదీన జరిగిన పోలీసు కాల్పుల గురించి వ్యాయ, విచారణ జరిపించడానికి ముఖ్యమంత్రి నిరాకరించినందుకు నిరసనగా ఇవాళ ఉదయం కమ్యూనిస్టు, పి. డి., మజ్లిస్, మార్క్సిస్టు సభ్యులు శాసనసభ నుండి నిష్క్రమించారు.

సభా కార్యక్రమాలు 341 వ సెక్షన్ క్రింద శ్రీ కె. వి. ఎస్. పద్మనాభరాజు (కాం) నెల్లిమర్ల ఉదంతాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు

ఈ సందర్భంలో ముఖ్యమంత్రి ఒక ప్రకటన చేస్తూ నెల్లిమర్ల సంఘటన గురించి వివేదిక తెప్పించామని అన్నారు. కాల్పులు జరిగిన రోజు తామే స్వయంగా అక్కడకు వెళ్లాలని అనుకున్నామని, శాసన సభ జరుగుతున్న దృష్ట్యా వెళ్లలేకపోయామని ఆయన అన్నారు. సంఘటన జరిగిన ప్రాంతానికి కార్మిక మంత్రిని, పోలీసు ఐ జి ని పంపించామని ఆయన పేర్కొన్నారు

ఈ సంఘటన గురించి విశాఖ కలెక్టరుతో తాము మాట్లాడామని, మేజిస్ట్రేటు విచారణకు ఉత్తర్వు చేశామని ముఖ్యమంత్రి బెజవాడ రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి కుంటుపడే పరిస్థితులు కల్పించవద్దని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. మేజిస్ట్రేటు దర్యాప్తు నివేదిక అందిన తరువాత అవసరమైతే న్యాయవిచారణ చేయించే విషయం పరిశీలిస్తామని ముఖ్యమంత్రి అన్నారు.

అంతకుముందు శ్రీ పద్మనాభరాజు మాట్లాడుతూ, 10వ తేదీన నెల్లిమర్లలో జరిగిన పోలీసు కాల్పులలో పలుగురు కార్మికులు, ఒక లేబర్ ఆఫీసరు మృతి చెందారని, యీ విషయంపై విచారణ జరిపించాలని కోరారు.

శ్రీ ఎ. అప్పన్నదొర (కాం) మాట్లాడుతూ ప్రశాంతంగా వివాదాన్ని పరిష్కరిస్తామని కార్మిక సంఘాధ్యక్షుడు, శాసనసభ్యుడు శ్రీ పి సాంబశివరాజు ఎంత చెప్పినా వినక పోలీసులు రంగంలో ప్రవేశించారని పేర్కొన్నారు.

శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ (క) పోలీసు కథనాన్ని నమ్మలేదని, శాంతియుతంగా కార్మిక సమస్యను పరిష్కరించే తరుణంలో పోలీసులు మధ్య కాల్పులకు ఆదేశాలు జారీ చేసారని పేర్కొంటూ ఈ విషయమై న్యాయవిచారణ జరపాలని ఆయన కోరారు.

శ్రీ ఎస్. శ్రీనివాసులురెడ్డి (ఎస్. డి. ఎస్.), పోలీసుల కన్నింపు చర్యలు కాల్పులకు దారి తీశాయని ఆరోపించారు.

శ్రీ వంకా సత్యనారాయణ (క) కాల్పులు జరుపడానికి తొలి చర్యలు తీసుకోకుండా కలెక్టరు, ఆర్. డి. వో. లేదా తహసిల్దారు ఉత్తర్వులు లేకుండా కాల్పులు జరిపి పోలీసు డివ్యూటీ సూపరింటెండెంటు చట్టాన్ని ఉల్లంఘించారని ఆరోపించారు.

ఇష్టం వచ్చినట్లుగా పోలీసులు కాల్పులు జరిపారని శ్రీ పి. వి. రమణ (కాం) పేర్కొన్నారు

1957 నుండి వున్న కొంతమంది తాత్కాలిక కార్మికులను ఖరారు చేయడానికి అదివారం పని, రాత్రి పని ఆలవెన్సులు యివ్వడానికి 4 ఏండ్ల క్రితం ఒప్పందం జరిగినా, లమలు చేయడంలో మిల్లు యాజమాన్యం విఫలమైందని శ్రీ అప్పన్నదొర చెప్పారు. అంతేగాక తాత్కాలిక సిబ్బందిని తొలగించే విషయం 10వ తేదీన వారికి జీతాలు చెల్లించక పోవడం కార్మికులకు కోపకారణమైందని ఆయన చెప్పారు. పోలీసు కాల్పులలో పలుగురు కార్మికులు మరణించిన తరువాతనే, కోపోద్రిక్తులైన కార్మికులు లేబర్ ఆఫీసరు పైకి చెల్లి హత్య చేయడం జరిగిందని, కావున లూ వ్యవహారం గురించి న్యాయవిచారణ జరపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

సంఘటన వివరాలను ప్రకటిస్తూ, ముఖ్యమంత్రి చౌకబారు పలుకుబడి కోసం తాపత్రయం చెందవద్దని చేసిన వ్యాఖ్యపట్ల, సర్వశ్రీ ఎ. శ్రీరాములు, ఎస్. శ్రీనివాసులురెడ్డి, శ్రీకృష్ణ, వంకా సత్యనారాయణ అధ్యక్షేపణ తెల్పారు. ఆ వ్యాఖ్యను సభ రికార్డు నుండి తొలగించాలని వారు కోరారు.

దానికి ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు సమాధానమిస్తూ తన వ్యాఖ్య పార్లమెంటరీ సంప్రదాయం కాకపోతే తొలగించవచ్చునని అన్నారు. పారిశ్రామికాభివృద్ధికి ప్రశాంత పరిస్థితి నెలకొనేట్లు చూడవలసిందిగా ఆయన సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

న్యాయవిచారణకు సభ్యులు గట్టి పట్టు పట్టినప్పటికీ, ముఖ్యమంత్రి అంగీకరించక పోవడంతో ప్రతిపక్ష సభ్యులు సభ నుండి నిష్క్రమించారు.

"సార్ ! సార్ ! మా అబ్బాయి విద్యమాత్రలు మింగేశాడు సార్ !"
"నిజం మాత్రలో నకిలీ మాత్రలో ?"

గోదావరి రైలు—రోడ్డు వంతెన : సెప్టెంబరులో రాకపోకలు ప్రారంభం

రాజమండ్రి, జూలై 15: ఇక్కడ గోదావరిపై నిర్మించబడుతున్న రైలు—రోడ్డు వంతెన రాకపోకలకు ఈ ఏడాది సెప్టెంబరులో తెరువబడగలదని వంతెన నిర్మాణం తాలూకు డివిజనల్ ఇంజనీరు శ్రీ ఎ. భాస్కరరావు మొన్న విలేఖరులకు తెలిపారు. రైలు ప్రయాణించే భాగం పూర్తి అయిందనీ, రోడ్డు భాగం సెప్టెంబరుకు పూర్తి అవుతుందనీ ఆయన చెప్పారు.

వంతెన నిర్మాణం ఖర్చు రు. 13 కోట్లు. ఆసియాలోల్లా ఇది పెద్ద వంతెన. 1964 నవంబరులో దీనికి శంకుస్థాపన జరిగింది. (స్వ. వి.)

కొచ్చిన్ ఎరువుల ఫ్యాక్టరీ సిబ్బంది సమ్మె విరమణ

కొచిన్, జూలై 15 : ఎరువులు — రసాయనాలు (తిరువాన్కూరు) లిమిటెడ్, సంస్థలో రెండువారాలుగా సాగుతున్న సమ్మె నేడు విరమించబడింది.

మూడు కార్మిక సంఘాలకు చెందిన 800 మంది సిబ్బంది రేపు ఉదయం పనులకు హాజరవుతారు. కార్మికమంత్రి శ్రీ వక్కం పురుషోత్తమన్ ఆధ్వర్యాన జరిగిన రాజీ సమావేశంలో వప్పందం కుదిరిన ఫలితంగా సమ్మె విరమణ సాధ్యమయింది.

అనంతరం మూడు కార్మిక సంఘాలనాయకులు శ్రీ ఎ.సి. జోషి, ఎన్.సి.ఎస్.మీనన్, కె.బాలచంద్రన్ విలేఖరులతో మాట్లాడుతూ సవరించిన వేతనాల స్కేళ్లు, పెంచిన కరువు భత్యం అమలుకు నిర్వాహకులు అంగీకరించారని తెలిపారు. (కొత్త స్కేళ్లు 1972 మార్చి 1 నుంచి, కరువుభత్యం హెచ్చింపు 1972 డిసెంబరు 1 నుంచి అమలులోకి రాగలవని చెప్పారు.

వివరాలు తయారు చేస్తున్నామని కర్మాగారం నిర్వాహకులు వెల్లడించారు.

గత వారాంతంలో జరిగిన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశంలో అధ్యక్షులు శ్రీ ఎస్. డి. శర్మ, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, శ్రీయుతులు జి. ఎల్. నందా, స్వరణ్‌సింగ్, చవాన్.

సైప్రస్‌లో గ్రీకులనాయకత్వాన సైనికుల తిరుగుబాటు: అధ్యక్షుడు మకారియోస్ హత్య

బీరూట్, జూలై 15: గ్రీస్ ఆఫీసర్లు సైప్రస్ విలీనం కావాలనే వారికిమధ్య చెదురు నాయకత్వంలోకల సైప్రస్ సైనికులు నేడు తిరుగుబాటు జరిపి అధ్యక్షుడు మకారియోస్‌ను చంపివేసినట్లు నికోసియా రేడియో ప్రకటించింది.

స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 11 గంటలకు (భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 1—30 కు) మకారియోస్ మరణించినట్లు సైప్రస్ రేడియో ప్రకటించగా బీరూట్‌లో శ్రోతలు విన్నారు.

ఈ వుదయంనుంచి సైప్రస్ రేడియోలో సైనిక సంగీతమే ప్రసారమవుతూ వున్నది. ఉదయం 9—58 నుంచి (భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 12—28 నుంచి) నికోసియా నివాసాశ్రయంలో రాకపోకలు నిలిపివేయబడ్డాయట.

సైన్యానికి సర్వాధికారుల వచ్చినట్లు సైప్రస్ రేడియో గ్రీకు భాషలో చేసిన ఒక ప్రకటనల పేర్కొన్నది.

మకారియోస్ అనుయాయులకు, గ్రీసుతో అధ్యక్ష భవనంలోను, ఇతర ప్రాంతాలలోను మర తుపాకి మోతలు, ప్రేలుళ్ళు వినిపించాయి.

బీహార్ విద్యార్థుల నిర్ణయం

పాట్నా, జూలై 15: ఒక సంవత్సరం పాటు కళాశాలలు, విశ్వ విద్యాలయాలు మూసివేయాలని శ్రీ జయప్రకాశ్ నారాయణ యిచ్చిన పిలుపును ధిక్కరించటానికి విద్యార్థుల సమావేశం నిర్ణయించింది.

అత్యవసరంకాని నిర్మాణాలకు సిమెంటు, ఉక్కు సప్లయి బంద్

బెంగుళూరు, జూలై 15: సిమెంటు, ఉక్కు ధరల పెరుగుదలను అరికట్టే కార్యక్రమంలో భాగంగా అత్యవసరంకాని నిర్మాణాలకు వాటిని (సిమెంటు, ఉక్కు) మంజూరు చెయ్యరాదని రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్ర తరలో ఆదేశించమన్నట్లు కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ అర్స్ నే డిక్కడ వెల్లడించారు.

నగరంలో సినిమా థియేటర్ల నిర్మాణానికి ప్రభుత్వం కొత్తగా లైసెన్సులు యివ్వబడింది.

ఖర్చుకాని సంక్షేమ నిధులు హరిజనాభివృద్ధి సంస్థకు బదిలీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 15 : జిల్లా పరిషత్తులు, పంచాయతీసమితులు హరిజన సంక్షేమానికి వుద్దేశించిన 15 శాతం నిధులు ఖర్చుపెట్టని పక్షంలో నాటిని హరిజన ఆర్థికాభివృద్ధి సంస్థకు బదిలీచేయడం జరుగుతుందని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి ఇవాళ ఉదయం శాసన సభలో ప్రకటించారు.

సాంఘిక సంక్షేమం, గిరిజన సంక్షేమ పద్దులపై సభలో జరిగిన చర్చకు మంత్రి సమాధానమిస్తూ, హరిజనులపై అత్యాచారాలు జరుగకుండా నిరోధించేందుకు ప్రభుత్వం ఇతోధిక శ్రద్ధ వహించి వుందని పేర్కొన్నారు.

కోత తీర్మానాలు వీగిపోయిన తరువాత సాంఘిక, గిరిజన సంక్షేమ పద్దులకు సభవారు ఆమోదించారు. సభాపతి శ్రీ పీడతల రంగారెడ్డి అధ్యక్షస్థానంలో వున్నారు.

మంత్రి శ్రీ భాట్టం చర్చకు సమాధానమిస్తూ హరిజనులకు భారీవిత్తున గృహ నిర్మాణం, నివేశనస్థలాల కేటాయింపు జరుగుతున్నాయని అన్నారు. గ్రామాలకు అనుకునే హరిజనవాడలనిర్మాణం జరుగుతుందని ఆయన చెప్పారు.

ఇండ్లస్థలాల కేటాయింపు కోసం దరఖాస్తులు పెట్టుకున్నవారు పడుతున్న యమయాతనలు గురించి మంత్రి ప్రస్తావించి, ఇందులో పద్ధతులు సూక్ష్మీకరించినట్లు పేర్కొన్నారు. అసలు ఇళ్లులేని వారి జాబితా తయారుకు సర్వే చేయించి దరఖాస్తులు పెట్టకుండానే గృహాల మంజూరు చేయాలని సూచించినట్లు ఆయన తెలియజేశారు అలాగే హరిజనులకు వుపాధి కల్పించే విషయంలో కూడా సర్వే జరిపించాలని యోగిచిన్నట్లు ఆయన తెల్పారు.

హరిజనులకు, వెనుకబడిన తరగతులకు కేటాయించిన వుద్యోగుల కాలాన్ని అమలు చేయడంలో విఫలమయ్యే అధికారులపై చర్య తీసుకుంటామని శ్రీ భాట్టం వివరించారు.

గిరిజన సంక్షేమం గురించి వివరిస్తూ గిరిజనుల కోసం ఆశ్రమ పాఠశాలలు నెలకొల్పబడినట్లు చెప్పారు. ఆటవీసంపద ఆధారంగా గిరిజన ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేయాలని యోచిస్తున్నట్లు శ్రీ భాట్టం వివరించారు.

అంతకుముందు శ్రీ ఒ వెంకటసుబ్బయ్య (కాం) చర్చలో పాల్గొంటూ హరిజనవాడలు గ్రామాలకు చివరగా నిర్మిస్తున్నందుకు విచారం వెలిబుచ్చారు. వసతిగృహాలలో హరిజనులకు ఎక్కువ సీట్లు కేటాయించాలని ఆయన కోరారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వంకా సత్యనారాయణ చర్చను ముగిస్తూ హరిజనులపై అత్యాచారాలు, దవుర్జన్యకాండ నివారించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. గ్రామాలలో ఇప్పటికీ హరిజనులను వేధిస్తున్నారని, పనులు చేయించుకొని, సక్రమంగా పరిహారం ఇవ్వడం లేదని ఆయన అన్నారు. గృహనిర్మాణం సత్వరపడ నడుస్తోందని ఆయన చెప్పారు. మన్యప్రాంతాలలో రోడ్లు సత్వరం నిర్మిస్తేగాని గిరిజనాభ్యుదయం సాధ్యంకాదని శ్రీ సత్యనారాయణ సూచించారు.

బదరీ, కేదార్ ఆలయాలు

లక్నో, జూలై 15: బదరీనాథ్, కేదార్‌నాథ్ ఆలయాల పేర్లలో ఎటువంటి మార్పులకు ప్రభుత్వం అంగీకరించబోదని ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ హెచ్ ఎన్. బహుగుణ విధాన శాసనసభలో ఖండించారు.

కాశ్మీర్‌లో పరిస్థితిపై పాకిస్తాన్ దుష్ప్రచారం

శ్రీనగర్, జూలై 15: ఈ నగరంలో కొన్ని చోట్ల కర్ఫ్యూ విధించినట్లు ఈ ఉదయం పాకిస్తాన్ రేడియో ప్రసారంచేసినవార్త నిరాధారమైనట్టదని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

షేక్ అబ్దుల్లా, మవులానాఫరూకీల అనుచరుల మధ్య కొట్లాటలు దృష్ట్యా మహారాజగంజి, ఖాన్‌యార్ పోలీస్ స్టేషన్ల అదీనంలోని ప్రాంతంలో సభలు పూర్తిగింపులపై నిషేధం పెట్టటం మాత్రమే జరిగిందని ఆయన అన్నారు.

ఆప్రాంతంలో పరిస్థితి ఈరోజుమధ్యాహ్నం వరకూ 'ఇంచుమించు సాధారణంగా' ఉన్నదనీ, ఒకే ఒక రాళ్ళరువ్వుడు సంఘటన జరిగిందనీ ఆయన తెలిపారు. కొట్లాటలు జరిగిన ప్రాంతాలన్నిటిలో పోలీసు బందోబస్తు, గస్తీ కొనసాగుతున్నాయన్నారు.

ఈ రెండువర్గాలమధ్య నిన్న నగర మధ్యంలో పలుచోట్ల జరిగిన కొట్లాటలలో పలువురికి దెబ్బలు తగిలాయి. చాలామందిని అరెస్టు చేశారు.

స్వాతంత్ర్యయోధుల పెన్షను దరఖాస్తులు: వచ్చే 15 కు పరిష్కారం

దావణగెరె, జూలై 15 : ఉపకార వేతనలకొరకు స్వాతంత్ర్యయోధుల వద్దనుండి వచ్చిన దరఖాస్తులు ఇప్పుడు ప్రభుత్వం ముందు సుమారు రెండు లక్షలదాకా వున్నాయి, వాటిని ఆగస్టు 15 వ తేదీకల్లా పరిష్కరించడం జరుగుతుందని రేడియాంగ శాఖ ఉప మంత్రి శ్రీ ఎస్. హెచ్. మీనన్ నిన్న ఇక్కడ ప్రకటించారు.

ఆయన చిత్రదుర్గ జిల్లా స్వాతంత్ర్య యోధుల మహాసభకు ప్రారంభోత్సవం జరుపుతూ స్వాతంత్ర్య సమరంలో పాల్గొని కనీసం ఆరు నెలలపాటు జైలుశిక్షను అనుభవించిన స్వాతంత్ర్య యోధులందరు పట్ల కేంద్రం సానుభూతితో వ్యవహరిస్తున్నదని, ఇంతవరకు ఉపకారవేతనానికి ఇట్టి స్వాతంత్ర్య యోధులు పెట్టుకున్న సుమారు లక్ష దరఖాస్తులను పరిష్కరించడం జరిగిందని చెప్పారు.

ఆఫ్ఘన్ సరిహద్దులకు పాక్ సేనల తరలింపు

కాబూల్ కథనం

న్యూఢిల్లీ, జూలై 15 : ఆఫ్ఘనిస్తాన్ పాకిస్తాన్‌తో తన సరిహద్దులలో సైన్యాలను మోహరించిందని పాక్‌ప్రధాని శ్రీ భుట్టో చేసిన ఆరోపణ నిజంకాదని, నిరాధారమైనదని కాబూల్ రేడియో ప్రకటించింది.

బలూచిస్తాన్, ఫఖ్తూన్‌ఖ్వాలపై పాక్ ప్రభుత్వం జరిపిన హేరాదురంగాలనుంచి ప్రజలదృష్టిని మరలించేందుకు అటువంటి ఆరోపణలు చెయ్యబడినట్లు, ఆఫ్ఘన్ విదేశాంగ శాఖ ప్రతినిధి అన్నారని ఆ రేడియో ప్రకటించింది.

ఫఖ్తూన్, బలూచీ స్వాతంత్ర్యోద్యమాలను అణచివేసేందుకు పాకిస్తాన్ విమానాల నుంచి దాడులు కూడా జరిపినట్లు, ఇని రోజు రోజుకు పెరిగిపోతున్నట్లు ఆయన పేర్కొన్నారట.

పాకిస్తానే ఆఫ్ఘనిస్తాన్ సరిహద్దులకు సేనలను తరలించిందని, ఆ విషయం కప్పిపుచ్చేందుకు ఆఫ్ఘనిస్తాన్‌పై నిరాధారమైన ఆరోపణలు చేసిందని ఆయన అన్నారట.

కేరళకు తమిళనాడు, ఆంధ్రల నుంచి బియ్యం

మద్రాసు, జూలై 15: కేరళకు ప్రతి నెల ఆంధ్రప్రదేశ్, తమిళనాడులనుంచి 4800 టన్నుల బియ్యం రవాణా జరుగుతుంది. అక్టోబరు వరకు ఈ నిల్వలు ఉంటుందని కేరళ హోం మంత్రి శ్రీ కరుణాకరన్ నేడిచ్చిన చెప్పారు.



'నేను పోటీ చేయను': శ్రీ గిరి స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జూలై 15 : కొన్ని ప్రతిపక్షాలకు చెందిన ఒక ప్రతినిధి బృందం నిన్న శ్రీ వి. వి. గిరిని కలుసుకొని రాష్ట్రపతి పదవికి రెండవ విడత పోటీ చేయవలసిందని అర్థించింది.

అయితే శ్రీ గిరి ఈ అభ్యర్థనను స్పష్టంగా తోసిపుచ్చారు. రెండవ విడత పోటీచేయరాదని తాము యిది వరకే నిశ్చయించుకున్నట్లు ఆయన వెల్లడించారు.

ప్రతినిధి బృందంలోని వారిలో శ్రీచరణ్ సింగ్ (బి. కె. డి.) శ్రీ రాజ నారాయణ (ఎస్. ఎస్. పి.) శ్రీ వీరేంద్ర అగర్వాల్ (జనసంఘం) వున్నారు.

రాష్ట్రపతిని కలిసిన పిదట ప్రతిపక్ష నాయకులు విడిగా సమావేశమైనారు. ఈ సమావేశానికి పాత కాంగ్రెస్ నాయకుడు శ్రీ శ్యామ్ నందన్ మిశ్రా కూడ హాజరైన

గంటల పంచాంగం

శ్రీ ఆనంద సం. ఆషాడ బహుళ ఏకాదశి
1974 జులై 16 మంగళవారం
బహుళ ఏకాదశి ఉ. 6—10, ఏష్యా
ద్వాదశి రా. 3—45, రోహిణి రా.
1—51, వర్జ్యం సా. 6—22 ల
7—52 కు.
1974 జులై 17 బుధవారం
బహుళ త్రయోదశి రా. 12—46,
మృగశిర రా. 11—43, వర్జ్యం ఉ.
6—57 ల 8—25 కు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938—1972)

ఆంధ్రపత్రిక

ఒక్క లేయ వి యువరించిన
నలవర యుప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయుకునికి
పరాయణము పరమ ధర్మపథములకెల్లన్.
(మహాభారతము)

శ్రీ ఆనంద సం. ఆషాడ బహుళ ఏకాదశి
మంగళవారం

అక్రమ నిల్వలు

అక్రమ నిల్వలను బయటికి లాగేందుకు ఒక ఉద్యమం లాంటిది ప్రారంభించదలచినట్లు భారత జాతీయ విద్యార్థి సంఘం కన్వీనరు మొన్న నాగపూర్‌లో ఒక పత్రికా గోష్ఠిలో చెప్పారు. ఈ సందర్భంగా మహారాష్ట్రలో ఒక వారం రోజుల పాటు అక్రమ నిల్వలపై తమ కార్యకర్తలు దాడి చేసి వాటిని స్వాధీనపరుచుకుని చౌక డిపోలుగా మార్చుతారని ఆయన వెల్లడించారు. అక్రమ నిల్వలు, దొంగ వ్యాపారం దేశంలో అనాటి కానాడు అధికమవుతూ ప్రజల నిత్య జీవితానికి అవసరమైన వస్తువుల ధరలు మండిపోవడమేగాక ఆ మండిపోయే ధరలకు కూడా కొన్ని వస్తువులు దొరకని స్థితిలో ప్రభుత్వ సామర్థ్యంపై నమ్మకం పోయి, పరిస్థితి అదుపునకు తామే పూనుకోవాలన్న ఆలోచన విద్యార్థులకు, తదితర యువజనులకు కలుగడంలో ఆశ్చర్యం లేదు.

అక్రమ నిల్వలు, దొంగ వ్యాపారము సంఘ జీవనానికి చెరుపు కలిగించే తీవ్ర దురాచారాలుగా ప్రబలమౌతున్నవి కనుక వాటిని తుదముట్టించాలనడంలో సందేహం లేదు. ఇక్కడ విద్యార్థుల వుద్దేశం మంచిదే. కాని దీనిని వుద్యమంగా నిర్వహించదలచితే, అది వింతవరకు సక్రమంగా సాగుతుందో వివరూ చెప్పలేరు. విద్యార్థులు ఏ వుద్యమం తలపెట్టినా సంఘ విద్రోహులు తలదూర్చి అనేక అక్రమాలకే దెబ్బ కొట్టిన సందర్భాలనేకం వున్నాయి. ఈ వుద్యమం—ముఖ్యంగా రిడ్డింగులపై దాడులవంటి వాటిల్లో సంఘ విద్రోహుల ప్రమాదం తప్పకుండా వుంటుంది. ప్రజలను చూచి అక్రమ నిల్వదారులు భయపడేట్లు చేయడమే తమ వుద్దేశమని విద్యార్థి సంఘ కన్వీనరు అన్నారు. కాని ఇది వెర్రితలలు వేసి వ్యాపారం స్తంభించడం జరిగితే, వుద్యమాన్ని చూచి ప్రజలే భయపడిపోతే పరిస్థితి దీర్ఘకాలికమవుతుంది.

ఇంతకన్నా, అక్రమ నిల్వదార్ల జాబితాలు తమవద్ద వున్నవని చెబుతున్నారు గనుక, వున్నంతవరకూ ఈ పేర్లను ప్రభుత్వానికి తెలిపి వారిపై చర్య తీసుకునేట్లు ప్రభుత్వంపై గట్టి వొత్తిడి తేవడం మంచిదేమో ఆలోచించాలి. ప్రభుత్వము కూడా ఇటువంటివాటి విషయంలో చట్టాలు సవరించి, శిక్షలు పెంచుతూ అర్డినెన్సులు జారీ చేయడంతో తృప్తి పడక. ప్రజల తోడ్పాటుతో సంఘటితమైన చర్య తీసుకుంటే, ఈ దురాచారాన్ని పూర్తిగా నిర్మూలించలేకపోయినా అదుపు చేయడం అసాధ్యమేమీకాదు.

అనుమానాస్పదమైన విక్రయాలు-ఆరువేల కేసుల్లో నోటీసులు: చవాన్ వెల్లడి

పూనా, జులై 15 : భూమి భవనాల క్రయ విక్రయాలకు సంబంధించి అనుమానాస్పదమైన దాదాపు 6000 కేసులను ప్రభుత్వం ప్రస్తుతం పరిశీలిస్తున్నదని ఆర్థిక మంత్రి శ్రీ చవాన్ వెల్లడించారు. ఈ రావాదేవీలలో దస్తావేజులలో చూపబడిన విలువ ఆయా ఆస్తుల విలువకన్నా చాలా తక్కువగా వున్నదని ఆయన అన్నారు.

గుప్తధనాన్ని ద్రవ్యోల్బణ దోరణులనూ అణచి వేసే చర్యలలో భాగంగా ఈ ఆరువేలమందికీ నోటీసులు జారీచేయబడినాయని శ్రీ చవాన్ వెల్లడించారు.

అఖిల భారత యువజన కాంగ్రెస్‌సభ్యుల ప్రాంతం మహాసభలో ప్రసంగిస్తూ శ్రీ చవాన్ నేలాది రూపాయల నోట్లు ఎగవేసే వారు గతంలోవలె కొద్దిపాటి జరిమానాతో తప్పించుకొనటానికి వీలులేని విధంగా చట్టాన్ని కూడా సవరించటం జరిగిందని అన్నారు.

యువకుల మనసులను కలచి వేస్తున్న గుప్తధనం, నిరుద్యోగం ఆర్థిక అసమానతలూ మున్నగు సమస్యల నెదుర్కోవటానికి ప్రభుత్వం జాతీయ స్థాయిలో చర్యలు తీసుకుంటున్నదని ఆర్థిక మంత్రి వెల్లడించారు.

తాము సభాస్థలిలో ప్రవేశిస్తుండగా ప్రతినిధులు 'బాక్ మార్కెటీర్లను, దొంగ వ్యాపారులనూ ఉరితీయాలి. అంటూచేసిన నినాదాలు దృష్టిలో వుంచుకొని శ్రీ చవాన్ 'అట్టివారిని బయట పెట్టాల్సిన బాధ్యత, అలాంటి కార్యకలాపాలకు దూరంగా వుండాల్సిన ధర్మం మీది. ఇవాళ మీరు యువకులు. రేపు మీలో కొందరు వ్యాపారస్థులుకావచ్చు' అని అన్నారు.

విదేశీ బ్యాంకులను జాతీయం చేయాలని యువజనులలో ఒక వర్గం వారు కోరుతున్నారనీ, అట్టి కోరికకు ఆసాపాలే కారణమనీ ఆర్థికమంత్రి అన్నారు

అంతర్జాతీయంగా ఆర్థిక లావా దేవీలు నిర్వహించే దేశానికి పరపతి సదుపాయాల నిమిత్తం విదేశీ బ్యాంకుల అవసరం అని అంటూ శ్రీ చవాన్, 'ఇతర దేశాలలోఅలాంటి బ్యాంకింగ్ సదుపాయాలు కావాలని మనం సైతం కోరుతున్నాం. ఇదంతా యిచ్చిపుచ్చుకునే వ్యవహారం. విదేశీ బ్యాంకులను జాతీయం చేయటం మన విధానం కాదు. అందుకు కారణం మన బలహీనతా కాదు. ఏమైనా విదేశీ బ్యాంకులతో వ్రైవేటు వ్యక్తులు జరిపే లావా దేవీలను పరిశీలించటంజరుగుతుంది' అని వెల్లడించారు.

దవుర్జన్యాన్ని విడనాడి సమైక్యతను పెంపొందించాలని యువకులకు పిలుపునిస్తూ ప్రధాని పంపిన సందేశాన్ని యువజనకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ప్రియరంజన్ దాస్ మున్షీ సభలో చదివి వినిపించారు. ప్రధాని సందేశాన్ని వేల సంఖ్యలో ముద్రించి ప్రజలకు అందచేయాలని తమరాష్ట్ర విభాగాలను ఆదేశించినట్లు ఆయన వెల్లడించారు.

అనంతపురంజిల్లా పట్ల ప్రభుత్వ వైఖరి: కాంగ్రెసమల సమితి అధ్యక్షుని విమర్శ

(స్వంత విలేఖరి)

అనంతపురం, జూలై 14: అనంతపురం జిల్లా పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరి దురుద్దేశంతో కూడినట్టిదిగా వుందని కాంగ్రెసమల సమితి అధ్యక్షుడు శ్రీ తరిమెల కృష్ణారెడ్డి విమర్శించారు.

ఆయన తమ ప్రకటనలో యిలా పేర్కొన్నారు:

"రాష్ట్ర మీడియం ఇరిగేషన్ శాఖా మంత్రి తుంగభద్ర ఎగువకాలువకు రు. 2.4 కోటు కేటాయించబడినటు చేసిన ప్రకటన చాలా ఆశ్చర్యాన్ని కలిగిస్తూవుంది. ఈ కేటాయింపు 6 నెలల క్రితం చేసిన మాట వాస్తవమే. కానీ పోయిన నెల కడపటి వారములో కోటి రూపాయలు ఈ కేటాయింపునుంచి తొలగించడమనునదని తెలుస్తూ వుంది. ఇప్పటికి 30 సంవత్సరాలుగా తుంగభద్ర ఎగువ కాలువ పనులు జరుగుతూనే వున్నవి. కనీసం కాలువలలోపూడు తీయడానికి కూడా రూపాయలులేని పరిస్థితి నేరడింది' ఆయన పట్టు తొడ్డనను చేయడానికి జిల్లా అధికారులు ఈ సంవత్సరం టెండర్లను పిలిచి, ప్రభుత్వము హామీ యిచ్చిన గ్రాంటు యివ్వనందున వీటిని కూడ నిలిపి వేయవలసి వచ్చింది. ఈ పరిస్థితులలో మంత్రి ప్రకటన వుండుపై కారం చల్లినట్లుగా వుంది.

"ఈ జిల్లాకు పోయిన సంవత్సరం జూలై, సెప్టెంబరు నెలలో పంచాయితీరాజ్ డిపార్టుమెంటువారు 2 రిగ్గులు పంపి వుండికి 900 బోర్లు వేయడానికి జిల్లా కలెక్టరు నిర్ణయించారు. కానీ వాటిని, నేరే జిల్లాలకు పంపడం జరిగింది. మా జిల్లాలో చాలా చోట్ల ప్రజల నుంచి నీళ్లకు చాలా బాధ పడుతున్నారని బహుశా ప్రభుత్వం మరచి పోయినట్లుంది

'ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూటులో మంజూరు అయిన 34 యూనిట్లలో 15 యూనిట్లను తీసివేయడం జరిగింది. ముఖ్యమైన, అవసరమయిన యంత్ర సామగ్రిని మిగతా పంపిణీకి పరిలించినారు ఈ జి. టి. ఐ. లో పున్న కొన్ని వుద్యోగాలను రద్దు చేసి యితర జిల్లాలలోని యిటువంటి సంస్థలలో ఖాళీ వుద్యోగాలను సృష్టించడం జరుగుతూ వుంది

ఇవి ఎరువుల విషయంలో వ్రత సంవత్సరం యీ జిల్లాకు విపరీతమయిన అన్యాయం జరుగుతూ వుంది. జిల్లాకు ఎరువుల పంపిణీ సంఘం సకటించిన ప్రకారం ఈ జిల్లాకు కావలసిన ఎరువులలో 40 శాతం మాత్రమే యింతవరకు అందినట్లు గా తెలుస్తూవుంది అనంతపురంలో సినీమాల్లో రద్దు చేయబడినవని ముఖ్యమంత్రి ప్రకటించినప్పటికీ సినీమాల్లో మాత్రం రద్దు అయిజడలేదు.

పాఠ్యపుస్తకాల కొరత: కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు చర్చ

న్యూఢిల్లీ, జులై 15: విద్యార్థుల సమస్యలు, ముఖ్యంగా పాఠ్యపుస్తకాల నోట్సు పుస్తకాల కొరత, గురించి కాంగ్రెసు కేంద్ర పార్లమెంటరీబోర్డు పరిశీలించింది.

కొన్ని రాష్ట్రాలలో పరిస్థితిని సమీక్షించి, తక్కువ వెలకు పాఠ్యపుస్తకాలు, నిత్యావసర వస్తువులు విద్యార్థులకు సరఫరా చేయాలని అభిప్రాయపడింది. వసతి గృహాలలో వుంటున్న విద్యార్థులకు చౌకధర రేషన్ కూడా అందచేయాలని సూచించింది.

సమావేశానంతరం కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఎస్. డి. శర్మ విలేఖరులతో మాట్లాడుతూ విద్యార్థుల సమస్య పట్ల కాంగ్రెసు వాదులు శ్రద్ధవహించాలని, వారు నిర్మాణాత్మకమయిన కార్యకలాపాలలో ప్రధానపాత్ర వహించగలరు గనుక వారిని ప్రధాన జాతీయ వాహినిలోకి ప్రేరేపించగలగాలని బోర్డు అభిప్రాయపడినట్లు తెలిపారు.

పాఠ్యపుస్తకాల నోట్సు పుస్తకాల ధరల్ని హేతుబద్ధం చేయడంపట్ల ఆందోళన వెలిబుచ్చుతూ న్యాయమయిన ధరలకు అందించేటట్లు చూడవలసివుందన్నారు. పైగా పుస్తకాలను తరచు మార్చరాదని చెప్పారు.

బాకీలున్న సహకారసంఘాల యాజమాన్యాలకు అనర్హత

బెంగుళూరు, జూలై 15: రెండేండ్ల పాటు 40 శాతానికి పైగా సమూలు కాని ఋణాలు, బకాయిపడిన వారు వున్న ప్రాథమిక పరపతి సంఘాల మేనేజింగ్ కమిటీలను అనర్హులనిగా చేయాలని అఖిలభారత రాష్ట్ర సహకార బ్యాంకుల సమాఖ్యబోర్డు కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసింది.

గడువుమీరినా సమూలుకాని బాకీలు, తీసుకున్న డబ్బును తిరిగి చెల్లించని సొసైటీలు 60 శాతానికి పైగా వున్న కేంద్ర సహకార బ్యాంకుల మేనేజింగ్ కమిటీలను అనర్హులుగా చేయాలని కూడా యీ బోర్డు సిఫార్సు చేసింది.

ఇందుకుగాను సహకార శాసనములో ఒక నిబంధన చేయాలని సూచించింది.

సొసైటీల సర్వేక్షణపై కేంద్ర సహకార బ్యాంకులకు అజమాయిషీ వున్నప్పుడు, ప్రాథమిక పరపతి సంఘాలకు జీతాలు తీసుకుని పూర్తికాలము పనిచేసే సెక్రటరీలు వున్నప్పుడుమాత్రమే యీ "అనర్హత" నిబంధనను అమలు జరుపవలసి వుంటుంది.

ఈ సిఫారసును ఢిల్లీలో యీ నెల 27, 28 తేదీలలో జరిగే రాష్ట్ర సహకార మంత్రుల సమావేశం ముందు వుంచుతారు. మంత్రుల సమావేశం యీ సిఫార్సును ఆమోదించిన తరువాత సహకార శాసనానికి అవసరమైన సవరణను కేంద్ర ప్రభుత్వం తెస్తుందని బోర్డు అధ్యక్షుడు శ్రీ వి. కుష్నూర్ చెప్పారు.

న్యాయ విచారణకు విజ్ఞప్తి

నెల్లిమర్లలో జరిగిన పోలీసు కాల్పులపై న్యాయ విచారణ జరిపించాలని, యీ కాల్పులలో ప్రమేయమున్న పోలీసు అధికారులపై వెంటనే చర్యతీసుకోవాలని కోరుతూ, చిట్టివలస జూట్ మిల్స్ కార్మిక సంఘాధ్యక్షుడు శ్రీ జె. వి. కె. వల్లభరావు ముఖ్యమంత్రికి ఒక టెలిగ్రాం పంపారు.

శ్రీ జగన్నాథరావు రాష్ట్ర ప్రభుత్వ న్యాయ శాఖ మాజీ కార్యదర్శి కీ. శే. బుర్రపేరపు నారాయణమూర్తి కుమారుడు

నెల్లిమర్ల మిల్లు అధికారి హత్యకుముందేకుట్రజరిగిందా

విశాఖపట్నం, జులై 15 : గత బుధవారం నెల్లిమర్ల జనసమ్మర్ మిల్లు నిర్వాహక మేనేజింగ్ డైరెక్టరు జగన్నాథరావు కొట్టివేయబడిన సందర్భంగా జరిగిన పోలీసు కాల్పులలో మరో నలుగురు చనిపోయారు.

ముఖ్యమంత్రి పనులపై పార్టీ సమావేశానికి వెళ్లిన రాష్ట్ర మంత్రి శ్రీ ఎల్. లక్ష్మణదాసు గత శుక్రవారం నెల్లివర్తను సందర్శించారు. ఆయన వెంటనే తిరిగి హైదరాబాద్ వెళ్లారు.

పోలీసు ఐ. జి. శ్రీ అబ్దుల్ లాంఖాన్ శుక్ర, శనివారాలు నెల్లిమర్లలో వుండి, అక్కడ జరిగిన సంఘటన వివరాలు పరిశీలించి నిన్న హైదరాబాద్ వెళ్లారు. పీరికరు పురనెల్లిమర్ల సంఘటనల గురించి ముఖ్యమంత్రికి నివేదిస్తారని తెలుస్తున్నది.

మంత్రి శ్రీ లక్ష్మణదాసు హైదరాబాద్‌లో సీనియర్ లేబర్ అధికారులతో చర్చలు జరిపారు.

మిల్లు కార్మికులు కొందరు పని చేయకుండా, తమకు వేతనాలు పెరుగుదలను సంఘటనకాలు కోరినట్లు, అంది పైకి జనసమ్మర్ సమస్య మాత్రమేనని, మిల్లు నిర్వాహకవర్గం వారిని వ్యతిరేకంగా దవర్తనం జరుపాలన్న వుద్దేశముతో నాటి సంఘటనలకు ముందుగానే వారు పథకం వేసుకొని వుండటమే అసలు సమస్య అని తెలుస్తున్నది.

పని చేయకుండా వేతనాలు కోరిన కార్మికుల స్థానే 25 మంది యితర కార్మికులు పని చేశారు.

సంఘటన జరిగిన రోజు 'షిఫ్ట్' కార్మికులు ఎక్కడికక్కడ మిల్లుకు చేరుకుని యార్డులోకి వచ్చి బైఠాయించారు. వారు బైఠాయించి వుండగా, పని చేయకుండా వేతనాలు పెరుగుదల కోరిన కార్మికులు అసెంబ్లీ ప్రొడక్షన్ సూపర్‌వైజరు వద్దకు వెళ్లారు. ఆయన వారి కోర్కెలతో తమకు సంబంధము లేదని, గనుక తాము వేతనాలు పెరుగుదలని కార్మికులకు చెప్పలేనన్నాడట. అప్పుడు మెట్లు ఎక్కుతున్న కార్మిక అధికారిని సమీపించిన కార్మికులు వెంటనే ఆయనపై దాడి చేశారు. కార్మిక అధికారి ఒకగదిలోకి వెళ్లి తలుపు వేసుకున్నారు. అప్పుడు కార్మికులు ఆగక తలుపు తట్టి ఆయన్ను బయటికి లాగి, దూరి కొట్టారు. కార్మికులకు తెలియకుండా ఆయన తన వెనుక నున్న కిటికీలోంచి అక్కడి కక్కు చనిపోయారు.

ఆయన వెనువెంటనే కార్మికులను చెదరగొట్టేందుకు కాల్పులు జరుపవలసి వచ్చిందని మిల్లులోపల గదిలో కార్మిక అధికారిని పూడుకోవలదని శ్రీ కరుణాకరరావు అర్థించారు.

కార్మికులు చంపివేసినట్లు, దరిమిలా ఆ గది నెలపల చేరిన కార్మికులు డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్ వేయిని నరికి వేసేందుకు ప్రయత్నించినట్లు తెలుస్తున్నది.

డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్‌చేతిని నరికివేసేందుకు కార్మికులు చేసిన ప్రయత్నాన్ని ఒక కానిస్టేబుల్ తన తుపాకి కొనను అడ్డంపెట్టి సమర్థవంతముగా అడ్డుకున్నట్లు డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్ వద్ద కొద్దిమంది పోలీసులు మాత్రమే వుండి వారు. ఆయనకు సహాయంగా ఎమ్మెస్సీ ఆదనపు పోలీసు బలం దోవలో వ్యాన్ చెడిపోవడంవల్ల సకాలంలో అక్కడికి చేరుకోలేక పోయింది.

ఇందిర-తరుకాసాధి రహస్య ఒప్పందం

జనసంఘ్ ఎం. పి. ఆరోపణ

మద్రాస్, జులై 15 : భారత ప్రభుత్వం శ్రీలంకకు అప్పగించిన కచ్చా దీవిని తిరిగి సాధించడానికి జనసంఘంవారు అవసరమైనంత కాలం ఆందోళన జరుపగలరని జనసంఘం పార్లమెంటు సభ్యుడు డా. సుబ్రహ్మణ్యస్వామి అన్నారు.

కచ్చా దీవి విషయంలో ఆందోళన జరుపకుండా వుండటానికి తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధికి ప్రధానికీ ఒక రహస్య ఒప్పందం కుదిరిందని ఆయన ఆరోపించారు.

డి. ఎం. కె. ప్రభుత్వం ప్రజల పిలుపును అందుకోకపోతే తమిళనాడు శాసనసభ రద్దుకై జీవార్ వద్దతి ఉద్యమాన్ని ప్రారంభించడానికి జనసంఘం సంకోచించదని ఆయన హెచ్చరించారు.

ఎం. జి. ఆర్. చిత్రాలకు వ్యతిరేకంగా డి. ఎం. కె. ప్రోత్సాహంతో జరుగుతున్న దాడులను నిరసిస్తూ శ్రీ స్వామి, రాజకీయ ప్రత్యర్థి ప్రతిష్ఠను దెబ్బతీయడానికి యిట్టి అసమాంతరమైన ప్రయత్నాలకు పూనుకోవలదని శ్రీ కరుణానిధిని అర్థించారు.

దినఫలం

16-7-1974 మంగళవారం
నక. సం. 1896 ఆషాఢ మాసం. 25

* మేషం: — మీ ఆలోచనలు ఫలించగలవు. విద్యావైజ్ఞానికరంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.
* వృషభం :— వ్యాపారంలో సాంతనాన కాశాలు లభిస్తాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.
* మిథునం :— ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. సామాజిక వ్యవహారాల్లో నష్టం వస్తుంది.
* కర్కాటకం :— వృత్తి వ్యాపారాల్లో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. సూతన విషయాలను తెలుసుకొంటారు.
* సింహం :— వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి.
* కన్య :—వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు బాగుంటాయి. సంతోషకరమైన వార్తలను వింటారు.
* తుల:— కొన్ని వ్యవహారాల్లో ఆందోళన కలుగుతుంది. మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి.
* వృశ్చికం:— ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. ప్రయోజనం గల సంఘటనలు జరుగుతాయి.
* ధనుస్సు :— మీ కార్యక్రమాలకు సూర్యులు ఏర్పాటు. ఇతరుల నమిత్తం శ్రమపడి కావలసి వస్తుంది.
* మకరం :—సూతన వస్తువులను తెల్సుకొంటారు. సహవాసులతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి.
* కుంభం :— ఉద్యోగంలో గౌరవం అధిస్తుంది. పుణ్యకార్యాలు చేస్తారు. బంధు మిత్రులకు కలుసుకొంటారు.
* మీనం :— వృత్తిలో పాటివారి పోటీ తగ్గుతుంది. ఆరోగ్యం బాగుంటుంది. మిత్రులకు సహాయం చేస్తారు.

—మహేష్.

కత్రీ గూకోస్ ఇంజక్షన్లు ఫలితంగా ఆరుగురు పిల్లల మరణం

నేవాడా, జులై 15 : గలగజిల్లా నేవాడాలో కత్రీ గూ కోస్ ఇంజక్షను భద్రపరచిన ఆరుగురు పిల్లలు ఆసుపత్రిలో చనిపోయారు. వెంటనే పోలీసులు సంబంధిత అధ్యక్షుడు మరియు దుకాణాలపై దాడులు జరిపి గూ కోస్ ఇంజెక్షన్లను స్వాధీనపరచుకున్నారు.

బెంగుళూరు, జులై 15 : చక్కదికు సమీపంలో వున్న జలాశయపు ఒక లారీ వేగంగా నడుస్తూ, ఒక దుకాణాన్ని, ఒక బ్యాంకు ఆవరణ కాపుకూ వున్న ప్రహరీ గోడను గుద్దుకొని ఆకడ పోయారు. 9 మంది గాయపడ్డారు. ఎముకలు విరుగుట 20 పిండ్లు. అతను ఆ లారీలో ప్రయాణిస్తున్న ఒక కార్మికుడు. గాయపడినవారిలో ఐదుగురు కూలీలు. వారు లారీపైన కూర్చున్నవారు. లారీ డ్రైవరు అతని యారు.

సుందరకాండ

యామినాల పద్మనాభస్వామి.

64 వ సర్గ

అంగదం పురతః కృత్వా
హనూమంతం చ వానరం
తేంబరం సహసోత్పత్య
దేవగంధర్వ సేవితమ్ 25
వినదంతో మహానాదం
ఘనా వారేరివ యథ

ముందు అంగదుడు, తరువాత హనుమంతుడు వెళ్తున్నారు. ఆదేశిక మిగిలిన వారు. సహజ వేగముతో ఆకాశమంపించి ప్రయాణం సాగిస్తున్నారు. సింహనాదాలు చేస్తూ వారలాసెల్లడం గాలికి వెదిరి గర్జిస్తూ ఆకాశంపట సేఘాలు పరుగెత్తుతూన్నట్టున్నాది.

అంగదే సమనుప్రాప్తే
సుగ్రీవో వాక్యకోవిదః 26
ఊచాన సోకసంతప్తం
తారం సమనులోచనం
సమాశ్వసిహి భద్రం తే
ధ్రువస్తు దేవి సంశయః 27

ముందుగా వస్తున్న అంగదుణ్ణి సుగ్రీవుడు పలకరించాడు. దిగులుతో కారుకులు తూన్న రుమాణ్ణి చూసి "ఓయమ్మా! ధీరవుండు! మీకు మేలవుగాక! మనవారు సీతాదేవిని దర్శించివస్తారు. సందేహం లేదు.

నాగంబలు మహాత్మా కై
దళల కలయిన్న మా
అలనుమ్ము ప్రహారాన్ను
జూడాను విజయుల్! 28

గడుసుదనాటి నాడు గరుకు బలి రాతేరు. పైగా అంగదుడు ఎంతో సంతోషంగా కనిపిస్తున్నాడు. కేవి పిల్లవాడు రాజుకో మన వారికి ప్రయోజనం కలుగుతుంది. ఇప్పుడాతో కలిసి పనిచేస్తారేమో.

[సశేషం]

ఎవరి పిచ్చి వారిదే ! అయితే ?

ఎవరి పిచ్చి వారికి ఆనందమే. కాని అది ఎదుటివారి జీవితాలు దుర్భరం చేస్తూంటే అన్యాయం అవుతుంది!

ఇప్పుడంగా యింట్లో పిల్లలనూ—వయస్సు మళ్లినవారూ ఉన్నప్పుడు— ఈ ఒకరి ఆనందాలు మరొకరికి ప్రాణ సంకటాలు అవుతూ వుంటాయి. ఇక్కడారు పదేళ్ళు అల్లారుముద్దుగా, 'కావ్ ఆ రెడీయో పీక నొక్కండి' అనో, 'ఆ రికార్డు ఆపండనో' అరుస్తూ వుండడం మనందరికీ అలవాటే. ఎవరో యీ రెండు తరాల సంధి వుండే సమస్యకు పైన చూపబడ్డ పరిష్కారం కనిపిస్తుంది. ఇప్పుడు ఇంట్లోనూ వస్తువులు పెరిగి, 'రేడియో' ఒక్కటే కాదు. అనేక వస్తువులు పెరిగి, ప్రతి వ్యక్తికీ ఒక్కటి అవసరమైపోయింది. ఇప్పుడు ఇంట్లో ఒక్కరు కాదు. అనేకమంది. ఎవరికి వారు తమ తమ ఆనందాలు అనుభవించాలనుకుంటారు

EDUCATIONAL

Get Homoeopathic & Biochemic Diplomas. Examination by post Prospectus free. OLD INDIAN MEDICAL COLLEGE, BARNALA(Pb.)

వైద్యము

తేడా? బోధ వ్యాధికి నుండు!

ఉంది. ఎన్నేండ్లయినవి, ఏ పరిస్థితులున్నా జ్వరము, వాపు, ఇంకే బాధలున్నా పూర్తిగా తగ్గుటకై ఈ మధ్య కనిపెట్టిన ఆయుర్వేద మూలిక వైద్యం. వత్యంలేదు. ఉపయోగించువారంతా ఆనందిస్తున్నారు. స్త్రీల బాధ మాత్రలు వెలకు రు. 15ఉ. ఆర్థరుతో సంబంధి వ్యాధి పూర్వోత్తరాలు వ్రాయండి. తపాలా ఖర్చుకే వి. పి. చేస్తాం. ఎందోలకు కబురో, స్టాంపో పంపండి.

డా. వి. సత్యనారాయణ, ఆర్.యం.పి.యం.పి.
గాంధీనగర్, గ్రైండ్‌టావర్ బిల్డింగ్స్,
కాకినాడ—4. ఆంధ్రప్రదేశ్.

జె. పి. ఉద్యమానికి వెనుకటి సహాయనిరాకరణంతో పోలిక

బొంబాయి, జూలై 15: బీహార్‌లో ఉద్యమం నిర్వహిస్తున్నందుకు అనేక సార్లు ఆరోపణలు వచ్చాయి. నా ఉద్యమం ప్రజాస్వామ్యబద్ధమైనదనీ, ఈ ఉద్యమం ప్రజల సహకారంతో సాగుతోందనీ నేను పదేపదే చెప్పాను. ఉద్యమం పక్షపాత రహితంగా సాగుతోందని నేను పదేపదే చెప్పాను. ఉద్యమం మొదట్లో ఎవరు ఎలా ప్రవర్తించారు? ఉద్యమం ఎలా సాగింది? ఉద్యమం ఎలా ముగిసింది? ఈ ఉద్యమం ఎలా ముగుస్తుంది? ఈ ఉద్యమం ఎలా సాగుతుం

మా కోరికలు

నెరవేరవలయునంటే తమమూత్రమయిన సువర్ణపు స్వస్తికమును బదిలి ఈమహాత్తరమైన బుక్ ద్వారా అత్యుద్ధుతమైనవిత్తనపత్రికలు పొందండి. ఇవి రెండూ మహార్షి చేతుసాదంపబడినవి. మానవ కళ్యాణార్థమై ప్రచురింపబడినవి. ఈ బుక్ ఉచితంగా పొందాలనుకుంటే పోస్టేజి పుల్లకే పంపగలరు. ఇతరులు ఇరువురికు రూ 0-50 పంపగలరు వారు M.O. చేయండి.
(AE60) సి. కృష్ణప్రసాద్
1-10-8/(R.3) లోగంపేట, హైదరాబాదు-16

తెలుగు చలనచిత్రాలలో ఉన్నతప్రమాణాలు: హైదరాబాద్ గోష్ఠిలో సూచన

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాద్, జులై 14: ఉన్నత ప్రమాణాలు, విలువలు గల తెలుగు చలన చిత్రాలు నిర్మాణం జరుగాలంటే నిర్మాతలు కొంత త్యాగానికి సిద్ధపడడం అవసరమనీ ఏకాభిప్రాయాన్ని వివిధ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు ఇక్కడ వ్యక్తపరిచారు.

హైదరాబాద్ ఫిల్మ్ (క్రిటిక్స్) అసోసియేషన్ శాఖ ప్రెస్క్లబ్ భవనంలో నిర్వహించిన ఒక సదస్సులో పాల్గొంటూ వారు ఈ అభిప్రాయం వెలిబుచ్చారు. 'పరిగణన కోర్చోలిన తెలుగు సినిమా' అనే అంశంపై ఈ సదస్సు జరిగింది. సుప్రసిద్ధ దర్శకనిర్మాత సర్వశ్రీ పద్మనాభన్ బి. ఎన్. రెడ్డి సభకు అధ్యక్షత వహించారు.

ఈ నాడు చిత్రాల నిర్మాణం పై తారల ప్రాబల్యం చాలావరకు పుంటున్న దృష్ట్యా వారు కూడా ఉత్తమ చిత్రాల నిర్మాణం విషయమై కొంత చొరవ, శ్రద్ధ చూపాలనీ, నిర్మాతలు ప్రమాణాత్మకమయిన చిత్రాలు తీయలేక పోవడానికి కారణాన్ని ప్రేక్షకులపైనవో కథా రచయితలపైనవో త్రోసి వేయడం సహేతుకంకాదని కూడా వక్తలు పేర్కొన్నారు.

తెలుగు చిత్రాల ప్రమాణాలు మెరుగు పడాలంటే సదేవమయిన నాటక రంగం అభ్యాసకులని శ్రీ బి. ఎన్. రెడ్డి అన్నారు.

'మన చిత్రాలలో విలువలు దిగజారిన మాట వాస్తవం. రంగస్థల అనుభవం లేకపోతే చలన చిత్ర కళ ఉద్దేశ్యం కాలేదు. ఈ పరిశ్రమ పూర్వపు అవస్థత్యాన్ని అందుకోవాలంటే జిల్లాకొక థియేటర్ ఏర్పడి, అజ్ఞాతంగా వున్న కళాకారులు వెలుగులోకి రావాలి' అని ఆయన సూచించారు. అలాంటి పరిణామం చలనచిత్ర రంగాన్ని బాగా ప్రభావితం చేయగలుగుతుందని చెప్పారు. కేవలం తారలకే ప్రాధాన్యత నిచ్చే చిత్రీకరణ విధానం పోవాలనీ, కళాపిపాసువు' ఇతర సాంకేతిక అంశాల ప్రాతిపదికగా ప్రయోగాత్మక పరిశోధనాత్మక దృష్టి పటిమతో, దర్శక నిర్మాతలలో పెరగాలనీ ఆయన సలహాయిచ్చారు. ఈ రకమయిన ఉత్సుకత, ఉత్సాహం వారిలో సృష్టించబడడానికి, చిత్రాల పైన ఈ నాడు వున్న పన్నుల భారం తగ్గడం ఉపయుక్తమయిన అవసరమని శ్రీ బి. ఎన్. రెడ్డి వాదించారు.

తెలుగు చిత్రాలలో ప్రమాణాలు తగ్గిన పక్షే అభిప్రాయాన్ని దాదాపుగా వక్తలంతా వెలిబుచ్చారు. పూర్వం వలె ముందుగానే అన్ని అంశాలను చర్చించుకొని పిద్దపరచుకొన్న తర్వాతే చిత్రీకరణను చేబట్టే విధానం ఈ నాడు అనుసరింపబడడం లేదని ప్రముఖ నిర్మాత అన్నపూర్ణా పిక్చర్స్ అధినేత శ్రీ దుక్కిపాటి మధుసూదనరావు అన్నారు.

చిత్ర పరిశ్రమ గురించి అవగాహనలేని కొత్త నిర్మాతల వలన హాస్యపరు చిత్రాలు పెరుగుతున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. బెంగాలీ, మళయాళీ చిత్రరంగాలు ఇతర భాషా చిత్రరంగాలకు ఆదర్శ ప్రాయంగా మార్పు చెందినవని కొందరు వక్తలు చెప్పిన మాటను ఆయన ప్రస్తావించి "వారికి భాషాభిమానం మెండు. మనకు అది లేదు" అని అన్నారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో మనస్తత్వ శాస్త్ర శాఖ రీడర్ డాక్టర్ యాదవరెడ్డి నిర్మాతలు ప్రస్తుత సమాజంలోని నిత్య జీవిత సమస్యలను ఇతివృత్తంగా చేబట్టాలని, అందుకు నిర్మాతలలో కొంత త్యాగం కావాలనీ అన్నారు.

నవలా రచయిత్రి శ్రీమతి మాడిరెడ్డి సులోచన తెలుగు ప్రజలలో ఉత్తమ చిత్రాలను స్వీకరించడానికి ఆశ రాష్ట్రత పెరగాలనీ అన్నారు. అన్నారు.

పత్రికా రచయిత శ్రీ డి. నరసింహారావు సమాజంలో ప్రస్తుతం పుష్ప స్థబ్దతయే సినిమాలలోను ప్రతిబింబిస్తున్నదనీ కొత్త పుంత తొక్కాలనే ఆసక్తి నిర్మాతలలో పెరుగుతున్నదనీ అన్నారు.

మరో పత్రికా రచయిత శ్రీ రావూరి సత్యనారాయణరావు మంచి కథలు లేనే తెలుగు చిత్రాలు ప్రమాణాత్మకంగా పుండడం లేదన్నారు.

ఆంధ్రప్రదేశ్ నాట్య సంఘం సభ్యుడు శ్రీ కృష్ణంరాజు నాటకరంగమే సినిమారంగ మూలో విలువలు పెంచగలదని చెప్పారు. శ్రీయుతులు పి. ఎస్. రావు, మధుసూదన రావు కూడా మాట్లాడారు.

ప్రారంభంలో ఫిల్మ్ (క్రిటిక్స్) అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ జి. ఎస్. వరదాచారి స్వాగతం చెప్పారు. కార్యదర్శి శ్రీ బి. వి. వి. శాండిల్య వందన సమర్పణ చేశారు. ప్రముఖ నటుడు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు కూడా సదస్సుకు హాజరయినారు.

గీత పారిశ్రామికుల సహకార సంఘాలు: మంత్రివర్గ నిర్ణయం

హైదరాబాద్, జులై 15: తెలంగాణా ప్రాంతంలో గీత పారిశ్రామికుల సహకార సంఘాలు నిర్మించుటకు ప్రత్యేకించి కనీసం అయిదువందల కన్నా దూరాలలో ఒక సంఘాలకు అన్నుగుణంగా రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది.

ఈ విషయాన్ని ఆంధ్రప్రదేశ్ గీత పారిశ్రామికుల సహకార సంఘాల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ కె. రాములు (మాజీ ఎం.ఎల్.సి) ఒక ప్రకటనలో తెలుపుతూ ఈ నిర్ణయంవల్ల సుమారు 50 వేలమంది గీతపారిశ్రామికులు ప్రయోజనం పొందుతారని పేర్కొన్నారు. ఇందులో ఆదివాసులు, గిరిజనులు కూడా ఉన్నారని తెలిపారు. ఈ పథకాన్ని అమలు పరిచేందుకు ఆర్థికపరంగా ఎదురవుతున్న అడ్డంకులను అధిగమించి ఆదుకోవడానికి ప్రభుత్వం గీతపారిశ్రామిక సంఘాలకు సమీపంలో ఏర్పాటైన సంస్థలో కల్లుదుకాణాలు ఏర్పాటుచేసి అమ్మడానికి అర్హత కల్పించారు.

బళ్లారి రాఘవ స్మారక నాటక నాటిక పోటీల ఫలితాలు

అనంతపురం, జులై 14: ఇక్కడ లలిత కళా పరిషత్ ఆధ్వర్యంలో జరిగిన బళ్లారి రాఘవ స్మారక నాటక నాటిక పోటీల ఫలితాలు యిలా వున్నాయి: ఉత్తమ ప్రదర్శన—రైల్వే టికెట్ చెకింగ్ స్టాఫ్ కల్చరల్ అసోసియేషన్ విజయవాడ వారి "పట్టిబొమ్మలు". వీరికి రోలింగ్ షీల్డ్, నగదు బహుమతి రు. 1500 లభించాయి. ఉత్తమ ద్వితీయ ప్రదర్శన—శ్రీ నవోదయ ఆర్ట్స్, హైదరాబాదువారి "యథాప్రజా తథా రాజా" వీరికి నగదు బహుమతి రు. 750 లభించింది. ఉత్తమ రచన—"యథాప్రజా తథారాజా" శ్రీ కొర్రపాటి గంగాధరరావుకు రోలింగ్ షీల్డు, నగదు బహుమతి రు. 1116 లు లభించాయి. ఉత్తమదర్శకుడు—శ్రీ ఎస్. దేశిరాజు జగన్నాథరావు.

నాటికలు: ఉత్తమ ప్రదర్శన—అనంతపురం నవచైతన్య కళాసమితి వారి "గుంకరాళ్లు—గులబీముళ్లు" వీరికి రు. 376 లు నగదు బహుమతి లభించింది. ఉత్తమ రచన—దారితప్పిన ఆకలి శ్రీ పరచూరు వేంకటేశ్వర్లకు రోలింగ్ షీల్డు, నగదు బహుమతి రు 516 లు లభించాయి. ఉత్తమ దర్శకుడు— 'దారితప్పిన ఆకలి' దర్శకుడు శ్రీ డి. ఎస్. ఎస్. మూర్తి.

ప్రదర్శించబడిన ప్రతి నాటకానికి రు. 300 నాటికకు రు. 150 ల చొప్పున పారితోషికము. బళ్లారి రాఘవరూపు చిత్రణము చేసిన మోమెంటోలను శ్రీమతి మణి రామ కృష్ణయ్య ప్రదానం చేశారు.

ఆఖరి రోజున ప్రఖ్యాత రంగస్థల నటుడు శ్రీ కె. రఘురామయ్యను పరిషత్ వారు సన్మానించారు. శ్రీ రఘురామయ్య ఈలపాట పాడారు. శ్రీ పి. చల్లారావు ఉపన్యసించారు. (స్వ. వి.)

"విధాన కళాభారతి"

హైదరాబాదు, జులై 15: శాసనసభ ఉద్యోగులు సంగీత, సాహిత్య, నృత్య, నాటక కళలలో శిక్షణ పొందడానికి ప్రదర్శనలు నిర్వహించడానికి విధాన కళా భారతి అనే సాంస్కృతిక సంస్థను స్థాపించారు.

సభాపతి శ్రీ పీడలల రంగారెడ్డి, శాసన మండలి అధ్యక్షుడు శ్రీ నివర్తి వెంకట సుబ్బయ్య ఈ సంస్థ పోషకులుగా, శాసనసభ కార్యదర్శి శ్రీ ఎ. శంకరరెడ్డి అధ్యక్షుడుగా శ్రీ టి. వి. సత్యనారాయణ ప్రధానకార్యదర్శిగా శ్రీ రామనాథశాస్త్రి, శ్రీ బి. కె. రామారావు ఉపాధ్యక్షులుగా, శ్రీ ఎస్. సూర్యనారాయణ మూర్తి కోశాధికారిగా ఎన్నికైనారు.

కర్నూలులో సబ్బుల స్వాధీనం: వ్యాపారి అరెస్టు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 15: నిఘా విభాగం సిబ్బంది యీ నెల 9 న కర్నూలులో గీతా జనరల్ స్టోర్సును సోదా చేసి, రు. 1100 ల విలువచేసే వివిధ రకాల సబ్బులను స్వాధీనం చేసుకున్నారు. దుకాణదారు వివిధ నిబంధనలను ఉల్లంఘించినట్లు కనుగొన్నారు. సి. వి. రత్నయ్యను అరెస్టు చేసి కర్నూలు 1 వ టవున్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.

కృష్ణాజిల్లా, ముత్యాలగ్రామం వద్ద యీ నెల 10 వ తేదీన నిఘా విభాగం వారు ఒక లారీని అటకాయించారు. ఆ లారీలో నల్గొండజిల్లా నుంచి కృష్ణా జిల్లాకు గొంగళివాణ అవుతున్న 90 బస్తాల సబ్బులను, వీరి వారు స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురిని అరెస్టు చేసి, జగ్గయ్యపేట పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.

రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ కృషి

హైదరాబాదు, జులై 15: వివిధ రకాల సంబంధాలను విడుదల్కొనగా వచ్చిన రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ 1973—74 లో 204 ప్రాథమిక దర్యాప్తులు, 123 రెగ్యులర్ ఎంక్వయరీలు జరిపింది. 2075 పిటిషన్ల వ్యవహారాలు చూచింది. 12 మంది గెజిటెడ్ ఆఫీసర్లు, 16 మంది ఎస్. జి. వో లను చిక్కుకునేందుకు 28 సమరకాలు వేసింది.

అవినీతి నిరోధకశాఖ (ఎ. సి. బి) పనితీరు అవినీతిపరులయ్యే పోలీసు అధికారులు, ముఖ్యంగా ఇన్‌స్పెక్టర్లు ఆదాయానికి మించి ఆస్తులను సంపాదించుకుంటూ వుంటారు. ఇందుకు కారణమేమనగా ఎ. సి. బి. సమర్థవంతంగా వుండటం, ఆకర్షణీయంగా వుండక పోవటమే నని. తద్వారా రాష్ట్ర ఎ. బి. లో ఒక దశలో ఇన్‌స్పెక్టర్ల ఉద్యోగాలు 5 ఖాళీగా వుండినవి. అయితే, వాటిని భర్తీ చేయకపోవడం వలన ఇన్‌స్పెక్టరు పనిచేసిన 10 మంది లంచాలు తీసుకుంటూ ఎ. సి. బి. వలలో పడ్డారు.

శాసన సభ్యుడు తిప్పేస్వామి మృతి: అసెంబ్లీ సంతాపం

హైదరాబాద్, జులై 15: అచంట నరసింహారావు, రాయదుర్గం నియోజకవర్గ శాసనసభ్యుడు శ్రీ టి. తిప్పేస్వామి తమ స్వగ్రామంలో హృద్రోగంతో మరణించారు. 18 మంగళ సంతాపం వ్యక్తపరుస్తూ రాజకీయాలలో ఒక శకం అంతరించిందని శ్రీ తిప్పేస్వామి మృతి సంతాపసూచకంగా సభ వాయిదా వేశారు.

బుధవారం, నేడు నాయకుడు శ్రీ వెంగళరావు సంతాప తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ శ్రీ తిప్పేస్వామి సమర్థవంతమైన ప్రజా సేవకుడని పేర్కొన్నారు. నియోజకవర్గ సమస్యలు నిరంతరం కృషిచేశారని చెప్పారు.

భారత్ భారీ విద్యుత్ పరికరాలసంస్థ అభివృద్ధి

న్యూఢిల్లీ, జులై 15: ప్రపంచంలో విద్యుత్ పరికరాలు, తత్సంబంధమైన యంత్రాలను ఉత్పత్తిచేసే కొద్ది సంస్థలలో ఒకటిగా అభివృద్ధి చెందిన భారత్ భారీ విద్యుత్ పరికరాల సంస్థ యిప్పుడు చక్కెర కర్మాగారాలకు, విద్యుత్ కేంద్రాలకు అవసరమయ్యే యంత్ర పరికరాల సమూహాలను రూపొందించి ఉత్పత్తి చేయగలస్థితిలోవుంది. దేశవిదేశాలలో విద్యుత్ కేంద్రాలను నిర్మించి ఛేస్థితిలో కూడా వుంది.

ఈ సంస్థ చాలావరకు స్వయంకృషివల్లనే ఇప్పుడు 200 మెగావాట్ విద్యుదుత్పత్తి చేసే యంత్ర పరికరాలను ఉత్పత్తి చేస్తున్నది. 500 మెగావాట్‌ల యూనిట్‌ల సమూహాలను రూపొందించే కృషిని ఈవరకు ప్రారంభించింది. అణుశక్తి కేంద్రాలకు కావలసిన విద్యుదుత్పత్తి యంత్ర పరికరాలను కూడా విజయవంతంగా ఉత్పత్తి చేసింది.

తిరుచ్చి, హైదరాబాద్, భోపాల్ హరిద్వార్‌లలో యీ సంస్థ తాలూకు ఫ్యాక్టరీలు వున్నాయి.

విద్యుత్ కేంద్రాలను నిర్మించి యిచ్చే పనిని చేపట్టేందుకుగాను భారీ విద్యుత్ పరికరాల సంస్థ ఒక మాదిరి డివిజన్‌ను ఏర్పాటు చేసింది. ఈ డివిజన్ ప్రధాన కేంద్రము మద్రాసు. విద్యున్మండలులు, యితర భాతాదారులు నిధులు కేటాయించి, ప్రాజక్టు రిపోర్టులు తయారు చేయించి యిస్తే చాలు. ఈ నూతన డివిజన్‌వారు విద్యుత్ కేంద్రాలను నిర్మించి యిస్తారు.

దేశంలోని వివిధ విద్యుత్ కేంద్రాలకు డిభాగాలను ఉత్పత్తిచేసేందుకు యిలాంటి మరో డివిజన్‌నుకూడా యీ సంస్థ సృష్టించింది. తన ఉత్పత్తి కార్యక్రమాలను సంస్కరించదలచింది.

అమెరికా సాంకేతిక సహకారములో దేశంలోనే ఆయిల్ ఫిల్లింగ్ రిగ్గులను ఉత్పత్తిచేసే బాధ్యతను స్వీకరించింది. రిగ్గుల విడిభాగాలను దేశంలోని వివిధ యంత్రకర్మాగారాలు ఉత్పత్తి చేస్తాయి. పోతే రిగ్గులకు అవసరమయ్యే విద్యుత్ పరికరాలను భారీ విద్యుత్ పరికరాలసంస్థే ఉత్పత్తి చేస్తుంది. రిగ్గుల విడిభాగాలను, విద్యుత్ పరికరాలను అమర్చే కార్యాన్ను నెలకొల్పుతుంది.

ఈ సంస్థ భవిష్యత్ కార్యక్రమాలకు ఎదురవుతున్న అడ్డంకులు రెండే. ఫోర్జింగ్స్, కాస్టింగ్స్ కొరకు దిగుమతులపై ఆధారపడవలసి వుండటం మొదటి అడ్డంకి. దీనిని అధిగమించేందుకు వచ్చే మూడేండ్లలో ఫ్రాన్సు సాంకేతిక సహకారంతో హరిద్వార్‌లో ఫోర్జ—పౌండ్రి కర్మాగారాన్ని నెలకొల్పదలచింది.

రాష్ట్ర విద్యున్మండలులు చెల్లించవలసిన బకాయిల మొత్తం పెరిగిపోతుండటం, యంత్రపరికరాల ఉత్పత్తికి సకాలంలో సరియైన ఆర్డర్లు రాకపోవడం రెండో అడ్డంకి. రాష్ట్ర విద్యున్మండలులు యింతవరకు యీ సంస్థకు మొత్తం రు. 83 కోట్ల దాకా బకాయి పడ్డాయి.

న్యూ ట్యూటికోరిన్ రేవు ప్రధాన రేవుగా ప్రకటన

న్యూఢిల్లీ, జులై 15: తమిళనాడులో ట్యూటికోరిన్ ప్రధానరేవుగా ప్రకటింపబడిందని, ఇక నుంచి ఈ రేవు న్యూ ట్యూటికోరిన్ అని పిలువబడుతుందని అధికార ప్రకటన తెల్పింది.

దేశంలోని ప్రధాన రేవులలో ఇది పదవది. తమిళనాడులోని ప్రధాన రేవులలో రెండవది. మొదటిది మద్రాసు రేవు.

5¼ మీటర్ల పొడవు షార్క్ చేప

(ట్రాంక్విబార్ (తమిళనాడు), జులై 15: తంజావూరు జిల్లాలోని ట్రాంక్విబార్ కోస్తాకు దగ్గర సముద్రంలో నుండి 5¼ మీటర్ల పొడవున్న షార్క్ చేపను పట్టుకుని తీసుకువచ్చారు.

తెప్పమీద వెళ్తున్న నలుగురు జెల్లవాళ్ల బృందం ఒకటి ఈ చేపను వలవేసి పట్టింది. ముప్పైమంది గంటల తరబడి పెనుగులాడి చేపను సమీపంలో నీ పట్టిన చేరికు గ్రామానికి ఈడ్చుకు వచ్చారు. నేలమీద కొచ్చిన మూడు గంటలకు చేప మరణించిం . ఈ చేపను అనేకులు వచ్చి చూసి వెళ్తున్నారు.

నిశ్చయముగా బ్రేక్ వెయ్యండి డాన్‌తో
ఎం
రాణే బ్రేక్ లైనింగ్స్ లిమిటెడ్
మద్రాసు-600058
డాన్ బ్రేక్ లైనింగ్స్ మీకు రక్షణ కలిగిస్తాయి.
RBL 7724

డబ్బుమీద అధికారం చెలాయించండి
దానిచేత మీపని చేయించుకోండి!
జీవితమంతా డబ్బుకోసమేనా పనిచేయడం? డబ్బేమీకు పనిచేసి పెట్టే పద్ధతి ఉందికదా! ఆ పద్ధతి ఏమిటో మీకు చూపటానికి మార్గదర్శి ఉండనే ఉంది. లాభసాటిగా ఉండే మార్గదర్శి పథకాలు అనేకం. వాటిని వినియోగించుకోండి. సులభమైన వాయిదాల చెల్లింపు ద్వారా ఒకే సారి అధిక మొత్తం పొందటానికి, ప్రతీ పథకమూ కలిగించే పొదుపులు తయారు చేయించి యిస్తే చాలు. ఈ నూతన డివిజన్‌వారు విద్యుత్ కేంద్రాలను నిర్మించి యిస్తారు.
డబ్బుకోసమేనా మీ చింత? మార్గదర్శి ఉన్నది మీ చెంతనే!
మార్గదర్శి
చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్
హైదరాబాదు-1 * సికింద్రాబాదు-3 * విజయవాడ 2
విశాఖపట్నం-1 * గుంటూరు-3

కొత్తం చిట్టీలు
50000 రు. 1000 నెలకి 50 నెలలు
20000 రు. 400 నెలకి 50 నెలలు • 5000 రు. 100 నెలకి 50 నెలలు
10000 రు. 200 నెలకి 50 నెలలు • 2500 రు. 100 నెలకి 25 నెలలు
5000 రు. 200 నెలకి 25 నెలలు • 2500 రు. 50 నెలకి 50 నెలలు

మా సలహాలు

నెరవేరవలయునంటే తమమూత్రమయిన సువర్ణపు స్వస్తికమును బదిలి ఈమహాత్తరమైన బుక్ ద్వారా అత్యుద్ధుతమైనవిత్తనపత్రికలు పొందండి. ఇవి రెండూ మహార్షి చేతుసాదంపబడినవి. మానవ కళ్యాణార్థమై ప్రచురింపబడినవి. ఈ బుక్ ఉచితంగా పొందాలనుకుంటే పోస్టేజి పుల్లకే పంపగలరు. ఇతరులు ఇరువురికు రూ 0-50 పంపగలరు వారు M.O. చేయండి.
(AE60) సి. కృష్ణప్రసాద్
1-10-8/(R.3) లోగంపేట, హైదరాబాదు-16

రైసు మిల్లులకు తప్పనిసరి సదవకాశము

ఇండియాలో ఉన్న, ఆధునిక క్షేమమిల్లుల ఉత్పత్తిదారులచే తయారు చేయబడిన మిల్లులు మరియు పెద్దరుబ్బలను, వాటియొక్క దిగుబడిని గురించి మిల్లర్లకు తెలియపరచుటకు జులై 22, 23 తేదీలలో పెద్ద ప్రదర్శన జరుపబడును కావున ఆసక్తిగల అందరూ పాల్గొని మోడరన్ రైస్‌మిల్లులయొక్క విశిష్టతను తెలుసుకొని అపూర్వ అనుభవమును పొందగలరని ఆశించుచున్నాము.
స్థలం: శ్రీ విజయలక్ష్మి రైస్ వర్కింగ్ కంపెనీ, (థెర్మో ఫ్యాక్టరీ), విజయవాడ-1. వివరములకు: ఫోన్ నెం. 61182

అఖిల భారత చేనేత సమావేశము

తృతీయ అఖిల భారత చేనేత సమావేశము
1974 జులై 24 వ తేదీ నాడు
న్యూ ఉడ్‌లాండ్స్, ఎడ్వర్డ్ ఎలియట్స్ రోడ్,
మద్రాసు-600004

నందు గల సమావేశముల హాలునందు జరుపబడును.
చేనేత పనివారు మరియు చేనేత పరిశ్రమకు సంబంధించిన ప్రతియొక్కరు యీ సమావేశమునందు పాల్గొని, దీనిని యత్నప్రదము చేయగోరడమైనది.
ఎం. సోమప్ప,
కన్‌వీనర్ & ప్రెసిడెంట్,
అఖిల భారత చేనేత వస్త్రముల మార్కెటింగ్ కోఆపరేటివ్ సొసైటి లిమిటెడ్.

ప్రజాదరణ పొందిన
మా సిగరెట్లు యెక్కువ ఖరీదు చేయవు!

పవామా న్యూడిల్ గోల్డన్స్ గోల్డు ఫ్లేక్ సిగరెట్ల ధరలు అధికము చేయబడలేదని సిగరెట్ వినియోగదారులకు మేము తెలుప గోరుచున్నాము. మార్పుచెందని మా సిగరెట్ల ధరలు యీ కింది విధముగా వుండగలవు.

	ప్యాకెట్	ఒకటికి
పవామా 20 సిగరెట్లు (మార్పులేదు)	రు. 2-00	10 పైసలు
న్యూడిల్ ఫిల్టర్ కింగ్స్ 10 సిగరెట్లు (మార్పులేదు)	రు 1-45	15 పైసలు
గోల్డన్స్ గోల్ ఫ్లేక్ 20 సిగరెట్లు (మార్పులేదు)	రు. 1-40	7 పైసలు
గోల్డన్స్ గోల్ ఫ్లేక్ 10 సిగరెట్లు (మార్పులేదు)	రు. 0-70	

పి. సలచక్రవర్తి చెట్టియార్
30, బండర్ వీధి, మద్రాసు—1.
కోయంబత్తూర్ టుబాకో కంపెనీ
25/310 ఎ, థామస్ వీధి, కోయంబత్తూరు—1.
గోల్డన్ టుబాకో కంపెనీ లిమిటెడ్ యొక్క డిస్ట్రిబ్యూటర్లు

SISTA'S-CIL-218 TEL
సైథియాన్ 5% డస్ట్
ప్రీమియమ్‌గ్రేడ్ మలాథియాన్
నీటిని కలిపే అవసరము లేకుండా పనిని, కాలాన్ని పొదుపుచేస్తుంది.
తిలపాల్సిన అవసరం లేదు శ్రమ తక్కువ. ఎక్కువ లాభాలు పొందవచ్చును.
సైథియాన్ 5% డస్ట్ చాలా లాభాలు ఇస్తుంది— చాలా శీఘ్రముగా పనిచేస్తుంది. డస్టింగ్ మాత్రము అవసరము. పొదుపైనది! అనేక రకాల పంటలను, వివిధ రకాలైన కీటకములనుండి రక్షించటమే కాక ఎక్కువ ఎకరాలను కాపాడుతుంది. అది మనుష్యులకు, జంతువులకు సురక్షితమైనది
సైథియాన్ 5% డస్ట్ వాడండి —సయనమిడ్ వారినుండి విలువైన క్రిమి సంహారిణి
సయనమిడ్—వ్యవసాయ రసాయనక రంగంలో ప్రపంచప్రసిద్ధిచెందిన పేరు
CYANAMID
వ్యవసాయ విభాగం
సయనమిడ్ ఇండియా లిమిటెడ్
పో. బా. నెం. 2109, బొంబాయి 400 026
రిజిస్టర్డ్ ట్రేడ్ మార్క్ ఆఫ్ అమెరికన్ సయనమిడ్ కం., న్యూ.యస్.ఎ., యు.ఎస్.ఎ.
స్టాకిస్టులు: కలియాండల్ ఇంజన్ ప్రొడక్ట్స్, (ప్రై. లిమిటెడ్, 12 కమర్షియల్ ఆఫీస్ రోడ్, ఎగ్మోర్, మద్రాసు—18., లవ్ మోటార్ సెంటర్, సైదాపేట, పోస్టు బాక్సు 384, ఏలూరు రోడ్, విజయవాడ—2.

మేటి నాణ్యతకు అవి మాత్రమే ఒకటికొకటి సాటి
ఎన్‌ఫీల్డ్ బుల్లెట్-క్రూసేడర్
ఎన్‌ఫీల్డ్ మేలురకం బండను తయారుచేస్తుంది కొటట్టి మీరు కొనేదాని విషయమై మీరు నమ్మకంగా ఉండవచ్చును.
ఆపైన ఎన్‌ఫీల్డ్ ప్రశస్తమైన విక్రయానంతరపు సర్వీసు నిస్తుంది. కనక మీ నమ్మకం దృఢంగా నిలిచియుంటుంది
విక్రయానంతరపు సర్వీసు దేశమంతటా అల్లుకొనియుంది
—మీ బుల్లెట్ లేక క్రూసేడర్ ఎల్లకాలం ఉత్తమంగా నడుస్తూండేట్లు చూచేందుకు.
మీరు చెయ్యవలసిందల్లా, మీ సమీపంలో ఉన్న మా అధికారంపొందిన డీలరువద్దకు వెళ్ళండి
ఎన్‌ఫీల్డ్ మోటార్ సైకిళ్ళకోసం అతడివద్ద ఒకటవ తరగతి సర్వీసింగ్ సదుపాయాలు ఉన్నాయి
ప్రత్యేక శిక్షణపొందిన ఆ టెక్నీషియన్లు ప్రత్యేకమైన పనిముట్లను, అసలైన ఎన్‌ఫీల్డ్ స్పేర్లను వాడుతూ ఎన్‌ఫీల్డ్ మోటార్ సైకిళ్ళపట్ల ఎలా శ్రద్ధ తీసుకుంటారో మీకు మీరే గమనించండి
వారికి మాత్రమే ఎన్‌ఫీల్డ్ బండ్లు బాగా తెలుసు వారికెవరూ సాటిలేరు. కారణం, వారు మరి వేటినీ సర్వీసు చెయ్యరు
మీ బండి మీకు స్వారీ తర్వాత స్వారీనిస్తూ సంవత్సరాల తరబడి సేవచేస్తూనే ఉంటుంది
ది ఎన్‌ఫీల్డ్ ఇండియా లిమిటెడ్
మద్రాసు-19.
సోల్ సెల్లింగ్ ఏజెంట్లు:
ది మద్రాస్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్
మద్రాసు •
బెంగుళూరు • ఢిల్లీ
160 మందికి పైగా అధికానుభవంగల మోటార్ సైకిల్ డీలర్లచే భారతదేశమంతటా అమ్మకము, సర్వీసు జరుపబడుచున్నది.
విక్రయానంతరపు సర్వీసు!
* ఆర్. ఎస్. మోటార్సు, కుంచనపల్లి రోడ్, కాకినాడ * ఎస్ ఎల్. మోటార్సు, మెయిన్ రోడ్, భీమవరం—1. * ప్రకాశ్ ఆటోమొబైల్ ప్రైవేట్ లిమిటెడ్, మెయిన్ రోడ్, రాజమండ్రి. * ఎవ్వజాల సమర్థియతీ కార్పొరేషన్ బందర్ రోడ్, లబ్బీపేట, విజయవాడ—2. * చేతియర్ ఏజెన్సీస్, మెయిన్ రోడ్, విశాఖపటం—1 * శ్రీ వెంకటేశ్వర ఆటోమొబైల్స్ ఎంప్లాయర్ బిల్డింగ్, విజయవాడ. * ఎం. జి. బ్రదర్స్, ఆటో మొబైల్ డీలర్స్, కె. బి. 13, కర్నూలు. * ఎం. జి. బ్రదర్స్, ఆటో గ్యారేజ్, నెల్లూరు—1 * ఆర్. ఎస్. మోటార్సు, ఏలూరు.